వివరాలు పక్కాగా సేకరించాలి


నగరంలో సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ దిలీప్‌కుమార్


బల్దియాలోని కంప్యూటర్ సెంటర్‌ను పరిశీలిస్తూ..

- మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్
- నగరంలో సమగ్ర సర్వే పరిశీలన

నిజామాబాద్ సిటీ: నగరంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా సిబ్బంది ప్రజల నుంచి వివరాలు పక్కాగా సేకరించాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న సర్వేను ఆదివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలోని ఖానాపూర్, కాలూరు, గాయత్రినగర్, కోటగల్లిలో తిరుగుతూ సర్వే తీరును పరిశీలించారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లతో మాట్లాడారు. సర్వే పనితీరును అడిగి తెలుసుకున్నారు.

దాటా ఎంట్రీకి సెంటర్ సిద్ధం.

కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వే దాటాను ఎంట్రీ చేసేందుకు కంప్యూటర్ సెంటర్ ఏర్పాటుచేశారు. ఆదివారం బల్దియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెంటర్‌ను మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్యుమరేటర్లు రోజు చేసిన సర్వే వివరాలు ఎప్పటికప్పుడు కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయాలన్నారు. ఎంట్రీలో తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. తప్పుడు ఎంట్రీ వల్ల సమస్యలు వస్తాయని, వాటిని నివారించాలంటే ముందుగానే వివరాలు పూర్తిగా నమోదు చేయాలన్నారు. అనుమానాలుంటే సూపర్‌వైజర్‌లను అడిగి తెలుసుకోవాలన్నారు. మేనేజర్ జనార్దన్ తదితరులు ఉన్నారు.


సింగపల్లిలో ఎన్యుమరేటర్ వద్ద సర్వే వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో రాజేంద్రకుమార్

మోపాల్ మండలంలో..

మోపాల్: మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఆదివారం రెండోరోజు కొనసాగింది. మోపాల్, కులాస్‌పూర్, సింగపల్లి, బాడ్సి, మంచిప్ప, బైరాపూర్ తదితర గ్రామాల్లో సర్వేను నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్, ప్రత్యేకాధికారి గోవింద్‌రావు పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఏమైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తేవాలని వారికి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలని తెలిపారు. కాగా కాల్‌పోల్ తండా, శ్రీరాంనగర్ తండాల్లో మతూర లంబాడీలు సర్వేకు సహకరించడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడి సూచనల మేరకు సర్వే బహిష్కరిస్తున్నామని మతూర లంబాడీలు పేర్కొంటున్నారు. తహసీల్దార్ రామేశ్వర్, ఎంపీఓ కిరణ్‌కుమార్ ఉన్నారు.

పేదలను ఆదుకోవడానికే సమగ్ర సర్వే


జలాల్పూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- జలాల్‌పూర్‌లో సర్వే పరిశీలన


సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి సూచనలు చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నిరుపేదలను ఆదుకునేదందుకేనని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని జలాల్పూర్ గ్రామంలో ఆదివారం ఆయన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఎంపీడీవో సుబ్రమణ్యం, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తిర్మన్ పల్లి నుంచి పాల్దా రోడ్డు, గ్రామంలో మహిళ భవన్‌తో పాటు నూతనంగా ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణనికి నిధులు మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపడతానన్నారు. అంతకుముందు గ్రామంలో సిగ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ కంటి వైద్య వాహనాన్ని ప్రాంభించారు. సిగ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ చైర్మన్ గడీల శ్రీరాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలికెట్ బాడ్సి శేఖర్ గౌడ్, కార్పొరేటర్ కోర్వ లలిత, గంగాధర్, కాంగ్రెస్ నాయకులు బాగిర్తి బాగరెడ్డి, అగ్గు భోజన్న, గుండారం, పాల్దా సింగిల్ విండో చైర్మన్ దాసరి శ్రీధర్, కొలాస్ శ్రీనివాస్, కోర్వ రాజేంద్ర ప్రసాద్, మోహన్ తదితరులు పాలొన్నారు.

గోదావరికి పోటెత్తిన భక్తులు


కందకుర్తిలోని త్రివేణి సంగమ పుష్కరక్షేత్రం వద్ద భక్తుల సందడి

రెంజల్(బోధన్)/బాల్కొండ: రెంజల్ కందకుర్తి త్రివేణి సంగమ పుష్కరక్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. కార్తీకమాసం కావడంతో నదీ స్నానాలను ఆచరించడానికి పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. నదిలో పుణ్యస్నానాలు ఆచరించి పిండి వంటలు, నైవేద్యాలు చేసుకుని తెప్పలు వదిలారు. ఒడ్డున గల పుష్కరరాజ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందరు సత్యనారాయణ వ్రతాలు చేశారు. అలాగే బాల్కొండ మండలంలోని పోచంపాడ్ వద్దగల గోదావరిలో స్నానాలు ఆచరించడానికి భక్తులు పోటెత్తారు. నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పోచంపాడ్ గోదావరిలో స్నానం చేస్తున్న భక్తులు


కందకుర్తిలోని శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కొనసాగిన ‘టాలెంట్ షో’



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని విజయ్ హైస్కూల్‌లో ఆదివారం 44వ టాలెంట్ షో కొనసాగింది. కార్యక్రమంలో వసంత టూల్స్ క్రాఫ్ట్ ప్రవేటు లిమిటెడ్ ఫౌండర్ దయానంద్‌రెడ్డి పాల్గొని, మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ అమృతలత, ప్రిన్సిపాల్ ప్రభాదేవి, వసంత, సుజాత, విజేత, అంబిక, అనంద్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణం ప్రారంభం



మోపాల్: మండలంలోని తాడెం గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ దుకాణాన్ని ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లోల్ల సాయిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ సూర్యారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. గ్రామంలో రోడ్డు, చెక్‌డ్యాం సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే నిధులు మంజూరయ్యే విధంగా చూస్తామన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, నాయకులు, గ్రామస్తులు రాజారెడ్డి, సాయికుమార్, ప్రభాకర్, రేషన్ డీలర్ సవిత, గంగారెడ్డి, నాగార్జున్, అరుణ్ పాల్గొన్నారు.

ఆశ్రమ నిర్మాణానికి సహకారం అందిస్తా



నిజామాబాద్‌నాగారం: ఇందూరు యువత మన శ్యాంతి కోవెల ఆశ్రమ నిర్మాణానికి సహకారం అందిస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. నగరంలోని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా షబ్బీర్‌అలీ మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవ అని నిరూపిస్తున్న 'ఇందూరు యువత' అందరికి ఆదర్శమన్నారు. నుడా చైర్మన్ కేశవేణు, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్‌నాయక్, నరాల రత్నాకర్, ఇందూరు యువత సంస్థ వ్యవస్థాపకుడు సాయిబాబు, ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మానవతా సదన్‌కు బోరు మోటార్ అందజేత



డిచ్‌పల్లి: మండలకేంద్రంలోని మానవతాసదన్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, నిజామాబాద్ మిషన్–1000 ఆధ్వర్యంలో ఆదివారం సబ్ మెర్సిబుల్ బోరు మోటార్‌ను అందజేశారు. క్లబ్ సభ్యులకు లైజన్ ఆఫీసర్ సుధాకర్‌రావు, స్పెషల్ ఆఫీసర్ రమేష్, సిబ్బంది, పిల్లలు కృతజ్ఞతలు తెలియజేశారు. క్లబ్ అధ్యక్షుడు విజయ్‌రావు, సభ్యులు బాబూరావు, సతీష్ షా, జ్ఞాన ప్రకాశ్, శ్రీనివాస్ రావు, గురు ప్రీత్‌సింగ్ పాల్గొన్నారు.

సిరికొండలో వైద్య శిబిరం



సిరికొండ: మండల కేంద్రంలో ఆదివారం కార్మిక శాఖ ఆధ్వర్యంలో సీఎస్‌సీ హెల్త్ కేర్ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. లేబర్ కార్డు కలిగిన 31 మందికి శిబిరంలో వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. క్యాంపు కోఆర్డినేటర్ ఖలీం, డీఎం శశికాంత్, పోస్ట్ క్యాంపు కోఆర్డినేటర్ చందులాల్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్‌యాదవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బీజేపీ ఫ్లోర్ లీడర్



నిజామాబాద్ సిటీ: నగరంలో ఆదివారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్‌ను బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం స్రవంతిరెడ్డి మాట్లాడుతూ.. నగర అభివృద్ధి కోసం తీసుకునే అన్ని చర్యల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. ప్రతి డివిజన్‌కు రూ.25 లక్షల నిధులు కేటాయించాలని కోరారు. కార్పొరేటర్‌లు నాయకులు న్యాలం నర్సయ్య, పంచరెడ్డిప్రవళిక, ఇప్పకాయల కిషోర్, పంచరెడ్డి శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రతీ ఒక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని ఇందూర్ హైస్కూల్‌లో ఆదివారం ఆయన ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యతోనే భవిష్యత్ ఉందని, బాగా చదువుకోవాలని, తెలిపారు. అనంతరం ఆయన స్కూల్స్ యాజమాన్యాలతో మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో పురోగతి సాధించేలా కృషి చేయాలని, విద్యార్థుల్లో నైపుణ్యతను వెలికితీసి, మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పట్టణంలోని నిజాం దక్కన్ షుగర్స్‌కు సంబంధించిన రూ. 220కోట్ల బ్యాంకు రుణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి చెల్లించారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

క్లుప్తంగా

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్ సిటీ: నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బీఎల్‌టీయూ అధ్యక్షుడు దండి వెంకట్ కోరారు. ఈమేరకు ఆదివారం ఆయన కార్మికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కొంతమంది కార్మికులకు నెలసరి వేతనాలు బ్యాంక్‌లో వేయడం లేదని తెలిపారు. ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నాయకులు రాజేందర్, హరీష్, మురళి, శ్రీశైలం, విశ్వనాథ్, ప్రశాంత్ ఉన్నారు.

కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రం పాలన



నిజామాబాద్ సిటీ: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా పాలన సాగిస్తుందని టీయూసీఐ నాయకులు అన్నారు. కార్మికుల కనీస జీవన ప్రమాణాల కోసం, నాణ్యమైన వేతనాల అమలు కోసం, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం కమ్యూనిస్టు యోధుడు లెనిన్ వర్ధంతి సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సూర్యం, వనమాల కృష్ణ ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. దేశ వ్యాప్తంగా కార్మికోద్యమాన్ని పటిష్టం చేయడం కోసం టీయూసీఐలో ఐఎఫ్‌టీయూను విలీనం చేశామని పేర్కొన్నారు. నాయకులు ముష్క సుధాకర్, ముత్తెన్న, వెంకన్న, రాజేశ్వర్, కిషన్, సాయన్న, లింగం, సత్తెక్క, రాజేశ్వర్, విఠల్, రెహనా, గణేష్, సాయిబాబా, సంధ్యారాణి, అరవింద్, లలిత, అమూల్య, నసీర్, లాలయ్య, సుజాత, శంకరయ్య, శివకుమార్, పద్మ, అరుణ, రాజేష్ పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



నిజామాబాద్‌అర్బన్: నగరంలో మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ(భారత విద్యార్థి ఫెడరేషన్) అధ్యక్షురాలు దీపిక డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం నగర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకేషనల్ కోర్సులలో చదువుతున్న విద్యార్థులకు అకాడమిక్ ప్రారంభమై ఆరు నెలలు గడుస్తున్న పాఠ్యపుస్తకాలు అందించకపోవడం దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థుల ఉద్యమానికి ప్రభుత్వం తలవంచక తప్పదని అన్నారు. ప్రధాన కార్యదర్శి విఘ్నేష్, నాయకులు దినేష్, చక్రి, అజాద్, వీణ, హర్షిత, ప్రణయ్, అనిల్, నాగరాజు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఆదివారం యూఎస్ఎఫ్ఐ హాస్టల్ యూనిట్ కమిటీ ఆధ్వర్యంలో యూఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా కమిటీ కార్యదర్శి బాబురావు మాట్లాడుతూ.. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యూఎస్ఎఫ్ఐ వ్యవస్థాపక అఖిల భారత మహాసభలు డిసెంబర్ 14, 15 తేదీలలో విజయవాడలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు పోశెట్టి, హరిప్రసాద్, వంశి, రోహిత్, సాయిప్రసాద్, రాహుల్ పాల్గొన్నారు.

సొంత జిల్లాలకు పంపించండి




నిజామాబాద్‌అర్బన్: 317జీవో వల్ల ఇతర జిల్లాలకు వెళ్లిన ఉద్యోగ, ఉపాధ్యాయులను వెంటనే సొంత జిల్లాలకు రప్పించాలని టీఎస్ యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. నగరంలో సంబంధిత ఉపాధ్యాయులు చేపట్టిన ధర్నాలో ఆదివారం టీఎస్‌యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు సత్యానంద్ మాట్లాడుతూ.. మంత్రివర్గ సబ్‌కమిటి ఇచ్చిన రిపోర్టును బహిర్గతం చేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మోహన్‌రెడ్డి, కిషన్, వెనిగళ్ల సురేష్, కేశాపురం రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేటి చిత్రం

క్లాక్ టవర్‌పై పట్టింపేది?

జిల్లా కేంద్రంలోని గంజ్‌లోగల క్లాక్‌టవర్‌ను పట్టించుకునేవారు కరువయ్యారు. ఈ గడియారానికి దశాబ్దాల చరిత్ర ఉంది. ఒకప్పుడు ఈ క్లాక్ టవర్ ఇందూరుకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గంజ్‌లో పనిచేసేవారు ఈ గడియారం సూచించే సమయాన్ని చూసి పనులు చేసేవారు. కానీ గత కొన్నేళ్లుగా ఈ క్లాక్‌టవర్ పనిచేయడం లేదు. అయినా పాలకులు పట్టించుకోవడం లేదు. దీనిచుట్టూ వాటర్ ఫౌంటేయిన్ ఏర్పాటుచేస్తామని చెప్పినా పనులు ఇప్పటికీ పూర్తికాలేదు. పాలకులు, అధికారులు ఇప్పటికైనా గడియారానికి మరమ్మతులు చేసి, వినియోగంలోకి తీసుకురావాలని నగరవాసులు కోరుతున్నారు.

– నిజామాబాద్ సిటీ


గంజ్‌లో అధ్వానంగా మారిన క్లాక్ టవర్

హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయకు ఘన స్వాగతం


బండారు దత్తాత్రేయను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి

డిచ్‌పల్లి: మండల కేంద్రంలో ఆదివారం హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, జాతీయ కార్యవర్గ సభ్యుడు గద్దె భూమన్న ఘన స్వాగతం పలికారు. గవర్నర్ కందకుర్తి త్రివేణి సంగమం వద్ద గోదావరి హారతి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా.. మార్గమధ్యలో డిచ్‌పల్లిలోని గద్దె భూమన్న నివాసంలో అల్పాహారం చేశారు. అనంతరం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, దినేష్ పటేల్ కులాచారి, గద్దె భూమన్న ఆయనను సన్మానించారు. ఈసందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. జిల్లా రైతాంగానికి గోదావరి నది, నిజాంసాగర్ కొంగు బంగారమని, రెండు పంటలు సాగు చేసుకునేందుకు అనుకూలంగా ఉందని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జిగా ఉన్న సమయంలో రెండుసార్లు జిల్లాకు వచ్చానని, జిల్లా ప్రజలు అపూర్వంగా ఆదరించారని గుర్తుచేశారు. తాను గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కందకుర్తిలోని పవిత్రమైన త్రివేణి సంగమం గంగాదేవికి హారతి సమర్పించడానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అంతకుముందు దత్తాత్రేయకు బెటాలియన్ సిబ్బంది గౌరవ వందనం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి లోక భూపతిరెడ్డి, నాయకులు వెంకటరమణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్, రవీందర్ గౌడ్, చౌకి లక్ష్మణ్, మాజీ సర్పంచి సతీష్, కుమ్మరి విఠల్ పాల్గొన్నారు.

కుల వృత్తులకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం


నగరంలో మేరు సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన ద్వారా చేతివృత్తులు, కుల వృత్తులను ప్రోత్సహిస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలో ఆదివారం నిర్వహించిన మేరు సంఘం పునఃప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వివిధ తర్గల సంఘాల కార్యవర్గాలతో ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. మేరు సంఘం అంటేనే ఐకమత్యానికి మారుపేరని, సంఘ పెద్దలతో 30 ఏళ్లుగా అనుబంధం ఉందని గుర్తు చేశారు. మేరు సంఘాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యేను మేరు సంఘ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్పొరేటర్ గడుగు రోహిత్, కుల సంఘం అధ్యక్షుడు సోమ హనుమంత్‌రావు, మాజీ అధ్యక్షుడు గంగాకిషన్, కొట్టూరు దేవిదాస్, చంద్రకాంత్, మేరు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రారంభమైన భీమన్న ఉత్సవాలు

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లో ఆదివారం ఆదివాసి నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో భీమన్న ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. మొదటి రోజు గంగాస్నానం, భీమన్న దేవుని గదలతో ఊరేగింపు నిర్వహించారు. సంఘం నాయకులు మూడ అశోక్, మూడ భాస్కర్, మూడ గంగాధర్, పెద్ద ముత్తెన్న, చిన్న గంగారాం పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,000	వెండి(కిలో)	96,500
22 క్యారెట్స్	73,815	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	30	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
జిర్నిసుకాయ	90	120	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	100	150	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా షిషియన్)

స్క్రీన్-1	అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -10.35 లక్కీ భాస్కర్(తెలుగు)-1.30 క(తెలుగు)- 4.30 10.30 జితేందర్‌రెడ్డి(తెలుగు)- 7.30
స్క్రీన్-3	అమరన్ -10.30, 4.20,7.30,10.30 లక్కీ భాస్కర్(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ -12.00,6.45, 10.15 క(తెలుగు)-3.30
స్క్రీన్-2	అమరన్(తెలుగు)-10.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30 లక్కీ భాస్కర్ -4.15,7.30,10.45
స్క్రీన్-3	సింగం అగైన్ (హిందీ)-10.50 భూల్ భులయ్యా (హిందీ)-2.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -5.00 జితేందర్‌రెడ్డి(తెలుగు)-7.45 క(తెలుగు)-10.45
స్క్రీన్-4	భూల్ భులయ్యా (హిందీ)=10.00 7.05 - వంచన(తెలుగు)-1.25 బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.05 సింగం అగైన్(హిందీ)-10.30
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)